ChimataMusic.com

# వనిత.. లత.. కవిత..

**చిత్రం: కాంచనగంగ (1984)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: చక్రవర్తి**

---

**పల్లవి:**

వనిత.. లత.. కవిత

మనలేవు లేక జత!!

వనిత.. లత.. కవిత

మనలేవు లేక జత!!

ఇవ్వాలి చేయూత..

మనసివ్వడమే మమత.. మనసివ్వడమే మమత!!

వనిత.. లత.. కవిత

మనలేవు లేక జత!!

**చరణం 1:**

పూలు రాలి.. నేలకూలి.. తీగబాల సాగలేదు..

చెట్టులేక అల్లుకోక.. పూవు రాదు నవ్వలేదు!!

మోడు మోడని తిట్టుకున్నా.. తోడు విడిచేనా??

పులకరించే.. కొత్త ఆశ, తొలగిపోయేనా??

వనిత.. లత.. కవిత
మనలేవు లేక జత!!

## చరణం 2:

ఆదరించే ప్రభుతలేక.. కావ్యబాలా నిలువలేదు..
కవిత ఐనా.. వనిత ఐనా, ప్రేమలేకా పెరగలేదు!!

చేదు చేదని తిట్టుకున్నా చెలిమి విడిచేనా??
చేదు మింగి..తీపి నీకై, పంచమరిచేనా??

వనిత.. లత.. కవిత
మనలేవు లేక జత!!

## చరణం 3:

తనది అన్న.. గూడులేక కన్నెబాల బతకలేదు..
నాది అన్న తోడులేక.. నిలువలేదు విలువలేదు!!

పీడ పీడని తిట్టుకున్నా.. నీడ విడిచేనా??
వెలుగు లోన.. నీడలోన, నిన్ను మరిచేనా??

వనిత.. లత.. కవిత
మనలేవు లేక జత!!